# ప్రతిజ్ఞ

ప్రజాహితం - మా అభిమతం

తెలుగు దిన పత్రిక

PUBLISHED FROM హైదరాబాద్, కరీంనగర్, గుంటూరు, వరంగల్, విజయవాడ, రాజమండ్రి ఎడిటర్ : మోదుగు వేణు ఆదివారం 6 సెప్టెంబర్ 2026




## సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు

**హైదరాబాద్, ప్రతిజ్ఞ పత్రిక:** సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్? కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా, సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే అవకాశం ఉందని గుత్తా అన్నారు.

సభలో ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలుసభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి? ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్? ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ

# పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. పలు కుటుంబాలకు భరోసా





**ప్రతిజ్ఞ సెప్టెంబర్ 5**

ఏదులాపురం మున్సిపాలిటీ : వివిధ కారణాలతో ఇటీవలి కాలంలో మృతి చెందిన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన 38మందికి పైగా కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుంచి.. ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయాన్ని.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆపద కాలంలో ఆర్థికంగా అండగా నిలిచిన పీఎస్ఆర్ ట్రస్ట్ కు.. మృతుల కుటుంబ సభ్యులు దీవెనలు అందించారు.ఈ కార్యక్రమాల్లో: మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిషోర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, పొంగులేటి అభిమానులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులలో విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందిస్తూ చక్కగా ఎదిగేలా చూడాలి.... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్




**ప్రతిజ్ఞ సెప్టెంబర్ 5**

విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.శనివారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. "ఉపాధ్యాయులు పిల్లల జీవితాలను శాశ్వతంగా మార్చగలరని, మనం ఎంతటి ఉన్నత స్థాయికి ఎదిగినా మన గురువుల పట్ల ఉండే గౌరవం ఎప్పటికీ అలాగే ఉంటుంది" అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో చాలామంది మొదటి తరం విద్యార్థులేనని, అలాంటి పిల్లలకు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పాత్రను కూడా పోషించాలని సూచించారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు విద్యతో పాటు మంచి నడవడిక, విలువలు నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

"వివేకం లేని విద్య శూన్యం. మార్కుల కంటే సంస్కారం ముఖ్యమని, పెద్దలను గౌరవించడం, సత్యం కోసం నిలబడటం, నైతిక విలువలను పాటించడం వంటి విలువలను విద్యార్థులకు బోధించాలి" అని కలెక్టర్ చెప్పారు.లితన విద్యాభ్యాసంలో ఉపాధ్యాయుల పాత్రను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. తనకు 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు బోధించిన టీచర్ తనకు ఎలాంటి ఫీజు తీసుకోకుండా విద్యాబోధన చేయడంతో పాటు, ఆ సమయంలో వారు అందించిన ప్రోత్సాహం, మద్దతు తనను ఈ స్థాయికి తీసుకువచ్చేందుకు దోహదపడిందని భావోద్వేగంతో తెలిపారు. సమాజంలో ప్రస్తుతం అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, గతంలో ఉపాధ్యాయులు ఏదైనా మందలించినా అది తమ మంచికేనని విద్యార్థులు, తల్లిదండ్రులు భావించేవారని కలెక్టర్ అన్నారు. లిఇంట్లో కూడా ఉపాధ్యాయులను దేవుని రూపంగా గౌరవించేవారని గుర్తు చేశారు. ఇటీవల నల్గొండ జిల్లాలో జరిగిన సంఘటన దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. లి"ఇల్లు మొదటి పాఠశాల అని, ఇల్లు, పాఠశాలలోని వాతావరణమే పిల్లల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుంది" అని తెలిపారు. తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ, ఉపాధ్యాయుని పట్ల

### ⏭ మార్కుల కంటే సంస్కారం, సత్యం, నైతిక విలువలే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది

### ⏭ 131 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

తనకున్న గౌరవం కారణంగా తనకు అంతగా ఇష్టం లేని సోషల్ సబ్జెక్టు తర్వాత తనకు ఇష్టమైన సబ్జెక్టుగా మారిందన్నారు. పిల్లలను మంచి మార్గంలో తీర్చిదిద్దే ప్రయత్నంలో ఎప్పుడూ ఆశను వదులుకోకూడదని, ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆశావాహ దృక్పథంతో ముందుకు సాగాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ప్రతి ఉపాధ్యాయుడూ ఉత్తముడేనని, అయితే ఈ రోజు ఉత్తమ ఉపాధ్యాయు లుగా గుర్తింపు పొందిన వారికి లభించిన గౌరవం ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అందిస్తున్న సహకారాన్ని కలెక్టర్ అభినందించారు. కోవిడ్ అనంతరం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా మారి బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరిగినప్పటికీ, 90 కి పైగా ప్రైవేట్ పాఠశాలలు ముందుకు వచ్చి బెస్ట్ అవైలబుల్ స్కూల్ విధానంలో విద్యార్థులకు ప్రవేశాలు కల్పించేందుకు సహకరించాయని తెలిపారు. ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను ఎంపిక చేయడం అభినందనీయమన్నారు.ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగిందన్నారు. ఎఫ్ఆర్ఎస్ అమలులో ఖమ్మం జిల్లా ముందంజలో ఉందని, పదవ తరగతి ఫలితాలు కూడా మెరుగ్గా వచ్చాయని తెలిపారు. విద్యా ప్రమాణాల్లో జిల్లా మంచి పనితీరు కనబరుస్తోందని, ఈ ఏడాది ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్)లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.అనంతరం కలెక్టర్ జిల్లాలోని 131 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# సీట్లు పెరిగితే 117, ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం



**హైదరాబాద్, ప్రతిజ్ఞ పత్రిక:** ఏ విషయంపైనైనా చర్చించేందుకు తాను సిద్ధమన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రావాలని బీఆర్?ఎస్ అధినేత కేసీఆర్?కు సవాల్ విసిరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం, స్థానిక రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదిపాటు రాకపోతే తొలగిస్తామని, వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చయ్యిందని, ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదని అన్నారు. ప్రజల సొమ్ము తిని ప్రజా సమస్యలు ప్రస్తావించరా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనివ్వమని, సిరిసిల్ల, సిద్దిపేటలోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈ నెలఖరుకు వస్తా, సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా, వచ్చే నెలలో సిద్దిపేటకు వస్తా, కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?, సీట్లు పెరిగితే 117 సీట్లు గెలుస్తాం, ఇప్పుడున్న సీట్లే ఉంటే 90 సీట్లు గెలుస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.బావ, బామ్మర్ది ఏడుస్తున్నారుప్రజాపాలన పోవాలి పాపాల భైరవుడు రావాలి అని వాళ్లు కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. మీ జిల్లాకు ఒకేసారి మూడు ఎమ్మెల్సీ పదవులను ఇచ్చామని, కేసీఆర్ సీఎం అయితే వాళ్ల కుటుంబసభ్యులకు పదవులు ఇచ్చారని, తమ ప్రభుత్వంలో ఉద్యమకారుల పిల్లలకు పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అందరిలాగానే బీఆర్ఎస్ కార్యకర్తలకూ రేషన్‌కార్డులు, సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల ఇళ్లలో ఉచిత కరెంట్ వస్తోందంటే మా ప్రభుత్వం కృషి కాదా అని సీఎం ప్రశ్నించారు. మేం ఇచ్చిన రైతుభరోసా నిధులను ఎవరైనా బీఆర్ఎస్ కార్యకర్తలు వద్దన్నారా అని అడిగారు. సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు.

సీట్లు పెరిగితే 117, ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం : సీఎం రేవంత్ రెడ్డి"నాకు చదువు లేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. చదువు లేకపోయినా నాకు సంస్కారం ఉంది. నాకు సంస్కారం ఉంది కాబట్టే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. నాకు సంస్కారం ఉంది కాబట్టే కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నా. ఎక్కడ ఆస్తి ఇవ్వాల్సి వస్తుందోనని మీరు చెల్లిని బయటకు గెంటేశారు. చెల్లిని బయటకు గెంటేసిన వ్యక్తి ఆడబిడ్డల గురించి ఆలోచిస్తారా?. నాలుగు ఇంగ్లీష్ ముక్కలు వస్తే సరిపోదు. ఆడబిడ్డను చూసుకోవాలి. నీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో అసెంబ్లీకి రా చూసుకుందాం. నేను మంచిగా ఉంటే మీరు ఏదో అనుకుంటున్నారు. బందిపోట్లలా తెలంగాణను దోచుకున్నారు" - రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిరూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందన్న రేవంత్ రెడ్డి నకిరేకల్ గడ్డా కాంగ్రెస్ అడ్డా అని వేముల వీరేశం నిరూపించారని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉండాలని వీరేశం కోరారని అన్నారు. గత ప్రభుత్వం అమలుచేసిన ఏ పథకాన్ని అయినా రద్దు చేశామా అని అడిగారు. మీరు ఇచ్చిన పథకాలను మరింత మెరుగ్గా ఇస్తున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల రైతులు అనేక రకాలుగా మోసపోయారని, చివరి విడత రైతుభరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారని పేర్కొన్నారు. మీరు ఎగవేసిన రైతుభరోసా రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ముంచి గద్దె దిగిపోయారని, వడ్ల కొనుగోలు, రైతుభరోసా, వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ ఇస్తున్నామని వెల్లడించారు.

నీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో అసెంబ్లీకి రా చూసుకుందాం : సీఎం రేవంత్ రెడ్డి

"మీకు ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి. అన్నీ చర్చిద్దాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం రూ.11 వేల కోట్లు ఇచ్చాం. ఇవాళ కోటి మంది మహిళలు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ఇవ్వడం చూసి కొందరు తట్టుకోలేకపోతున్నారు. మహిళలకు ఉచిత బస్సు రద్దు చేయాలంటూ ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. సమస్యలు ఏంటో చెప్పాలని ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్నారు. వీలైన ప్రతిచోటా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. కేసీఆర్ ఎప్పుడైనా మహిళల బాగు గురించి ఆలోచించారా?. మహిళలకు పెట్రోల్ బంకులు, సోలార్ నిర్వహణ అప్పగించాం. నిరుద్యోగ యువత ఉసురు పోసుకుని ఇవాళ ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగవని కేసీఆర్ గుర్తుపెట్టుకోవాలి" - రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిఅభివృద్ధి పనులకు సీఎం శ్రీకారంనల్గొండ జిల్లా నకిరేకల్‌లో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి ఆస్పత్రి మొత్తం తిరిగి పరిశీలించారు. ఆస్పత్రిలో అందించబోయే సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. రూ.345 కోట్లతో 12 రకాల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సమీకృత మండల కార్యాలయాల సముదాయ నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేశారు.

# హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్

**హైదరాబాద్, ప్రతిజ్ఞ పత్రిక:** హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్?ను ఏర్పాటు చేయనున్నట్లు టీసీఎస్? అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సచివాలయంలో టీసీఎస్? హైపర్ వాల్ట్ ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో శనివారం సమావేశమైంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతోపాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీసీఎస్? సీఈఓ కె.కృతివాసన్, సీవోవో ఆర్తి సుబ్రమణియన్, హైపర్? వాల్ట్ ప్రెసిడెంట్ వి.రాజన్న, హైపర్? వాల్ట్ సీఈఓ, ఎండీ దీపేష్ నందా సమావేశంలో పాల్గొన్నారు. అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓపెన్? ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉదయ్ రుద్రరాజు సమావేశంలో పాల్గొన్నారు.రూ.70వేల కోట్ల పెట్టుబడి!హైదరాబాద్‌లో 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 1 గిగావాట్ (1,000 మెగావాట్లు) సామర్థ్యంతో ఈ అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. హైపర్? వాల్ట్?తోపాటు భాగస్వామ్య సంస్థలు ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణకు దాదాపు రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నారు. ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 7 వేల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు, గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్‌కు అవసరమైన భారీ కంప్యూటింగ్ మౌలిక వసతులను ఈ క్యాంపస్ అందించనుంది. అధిక సామర్థ్యమున్న కంప్యూటింగ్ వ్యవస్థలు, లిక్విడ్ కూలింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దనున్నారు. దేశంలోని అత్యంత అధునాతన, అతిపెద్ద ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్యాంపస్‌లలో ఇది ఒకటి

# నూతన గృహప్రవేశం వేడుకకు హాజరైన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి



హైదరాబాదులో నూతన గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు

## ▶▶| ముఖ్యఅతిథి గా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు

ప్రతిజ్ఞ పత్రిక సెప్టెంబర్ 5

హైదరాబాద్ :కూకట్పల్లిలోని సమ్మెట్ రెసిడెన్సీ అపార్ట్మెంట్లో నిర్వహించిన నూతన గృహప్రవేశ వేడుకలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు హాజరయ్యారుకర్నాటి వెంకటేశ్వరరావు రాజేశ్వరి దంపతుల కుమార్తె కావ్య అల్లుడు శ్రీకాంత్ దంపతుల నూతన గృహప్రవేశం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కర్నాటి రామారావు పాల్గొన్నారు నూతన గృహంలో దంపతులు చేపట్టిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని వారిని ఆశీర్వదించి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో నూతన జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారుగుడిమళ్ల శ్రీకాంత్ తల్లిదండ్రులు విష్ణుమూర్తి అమల దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కర్నాటి రామారావు నూతన దంపతులకు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అక్రమముగా రవాణా చేస్తున్న బిల్లుడు దుంగలు, వాహనం పట్టివేత.

## ▶▶| శాఖ సఖ్యంగా పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు

ఖమ్మం బ్యూరో సెప్టెంబర్ 5(ప్రతిజ్ఞ పత్రిక)

ఖమ్మం నగరం: రఘునాథపాలెం మండలం: ఇల్లందు టూ ఆంధ్ర వెళ్లుచున్న వాహనం  రఘునాథపాలెం వద్ద నైట్ పెట్రోలింగ్ చేస్తున్న ఫారెస్ట్ పార్టీని గమనించి తప్పించుకొనే క్రమంలో వేగముగా వెలుతు రఘునాథపాలెం గ్రామము వద్ద రోడ్ ప్రక్క కల్వర్ట్ ను డీకొని ఆగిపోయింది. అట్టి వాహనం ను, దానిలోని బిల్లుడు 18 దుంగలను ఫారెస్ట్ డిఆర్ఓ సాల్మన్ రాజు నైట్ డ్యూటీ పార్టీ స్వాదీనం చేసుకోని ఆఫీస్ కు తరలించి కేసు నమోదు చేసినారు. పట్టుకున్న కలప విలువ 50,000/--- వచ్చినది. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గా. ఉపేంద్రయ్య, అఫ్జాల్, ఫోన్. శ్రీనివాస్, బీట్ ఆఫీసర్లు ఎల్ . రాంబాబు, ఏ.వెంకట రమణ, మానుసింగ్, భీము, కిరణ్, సైదా లు పాల్గొన్నారు.







# సెమీకోర్ ల్యాబ్స్‌కు ఆరుగురు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

ఖమ్మం బ్యూరో సెప్టెంబర్ 5(ప్రతిజ్ఞ పత్రిక)

ఖమ్మం నగరం: స్థానిక స్వర్ణ భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బి.ఐ.టి.) ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక సెమీకోర్ ల్యాబ్స్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రతిభ కనబరచి ఆరుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతు భారత దేశంలో రెండు కేంద్రాలలో సేవలందిస్తున్న సెమీకోర్ ల్యాబ్స్‌లో తమ విద్యా ర్థులు ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.

క్వాల్‌కామ్, ఒన్‌ప్లస్ వంటి దిగ్గజ సంస్థలకు సెమీ కండక్టర్, సర్క్యూట్ డిజైన్ వంటి ఆధునిక టెక్నాలజీలతో పాటు సాఫ్ట్‌వేర్ సేవలను అందించే సంస్థలో తమ విద్యార్థులు ఎంబెడెడ్ ఇంజనీర్, ఎడ్జ్ ఎ.ఐ ఇంజనీర్ వంటి ఉద్యోగాలు సాధించటం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాం డెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 2.4 లక్షల నుండి 4.5 లక్షల వరకు వార్షిక వేతనంగా అందు తుందని తెలిపారు. శిక్షణాకాలం అనంతరం విద్యార్థుల ప్రతిభను అనుసరించి వేతన సవరణ జరుగుతుందని తెలిపారు. క్యాంపస్ ఎంపిక ప్రక్రియలో విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలను పరిశీలించిన అనంతరం అర్హత సాధించిన ఆరుగురు విద్యార్థులను సంస్థ ఎంపిక చేసిందని కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య



తెలిపారు. విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక, సాఫ్ట్ స్కిల్స్ మరియు ప్లేస్‌మెంట్ శిక్షణ అందిం చడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలను కల్పించేం దుకు కళాశాల నిరంతరం కృషి చేస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్‌కుమార్ తెలిపారు. 253 మంది విద్యార్థులు పాల్గొనగా ఆన్‌లైన్ అసెస్మెంట్, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్.ఆర్ ద్వారా చివరకు ఆరుగురిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెమీకోర్ ల్యాబ్స్ సీనియర్ హెచ్.ఆర్. పి. నరేంద్రతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా॥ యన్. సవిత, డా॥ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ‘పాలిటెక్నిక్’లో ఎలాంటి మార్పులు చేయట్లేదు

హైదరాబాద్, ప్రతిజ్ఞ పత్రిక: ‘పాలిటెక్నిక్’లో ఎలాంటి మార్పులు చేయట్లేదు - తల్లిదండ్రులతో పాటు సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు తరగతి గదిలోని ఉపాధ్యాయుల చేతిలోనే ఉంటుందన్నారు. విద్యాశాఖ జాతీయ సగటులో తెలంగాణ 17వ స్థానానికి చేరుకుందన్న సీఎం, తెలంగాణలో 88 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని గుర్తు చేశారు. ఉపాధ్యాయులపై నమ్మకంతోనే ఇది సాధ్యమైందన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కొడంగల్ ప్రభుత్వ జూనియర్? కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ వేడుకల్లో సీఎం ఈ మేరకు మాట్లాడారు.ఈ సందర్భంగా విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకువస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఇటీవల ఇందిరా పార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేస్తే బాధ కలిగిందన్న రేవంత్? రెడ్డి, చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను తాను పూర్తి చేశానన్నారు. టీచర్ల బదిలీల విషయంలో కూడా చాలా జాగ్రత్తగా ఉన్నానని, 315 జీవో ద్వారా చాలా సమస్యలు పరిష్కరించామని తెలిపారు. ప్రతినెల ఒకటో తేదీనే జీతాలు అందిస్తున్నామన్న ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్య కూడా పరిష్కరించామని గుర్తు చేశారు.2 ఏళ్లు టైమ్? ఇవ్వండి : ఈ క్రమంలోనే తెలంగాణలో ఒక్క కుటుంబమే రూ.7.50 లక్షల కోట్లు అప్పు చేసిందన్న సీఎం, 90 రోజుల్లోనే రూ.6 వేల కోట్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించామన్నారు. విదేశాల్లో ఉన్న విద్యా విధానాన్ని పరిశీలించాలని టీచర్లను విదేశాలకు పంపామని, ఉపాధ్యాయుల సేవలను తక్కువ చేసి చూడాల్సిన అవసరం తమ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్న సీఎం, ఉపాధ్యాయులు 2 ఏళ్లు తనకు సమయం ఇస్తే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.‘పాలిటెక్నిక్’లో ఎలాంటి మార్పులు చేయట్లేదు - అవాస్తవ ప్రచారాన్ని నమ్మొద్దు : సీఎం రేవంత్? రెడ్డి (జుబు)ఉన్నతస్థానాల్లో ఉన్నవారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారే ఉన్నారు. నేనూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివా. 2028 డిసెంబర్‌లో లేదా 2029 మార్చిలో ఎన్నికలు వస్తాయి. ఎన్నికల పరీక్ష రాసేందుకు నేను ఉపాధ్యాయుల వద్దకే వస్తా. నాకు 2 ఏళ్లు సమయం ఇస్తే ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరిస్తా. - సీఎం రేవంత్? రెడ్డిఆ ప్రచారాన్ని నమ్మొద్దు : పాలిటెక్నిక్ విద్యా విధానంలో ఎలాంటి మార్పులు చేయట్లేదని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విషయంలో జరుగుతున్న అవాస్తవ ప్రచారాన్ని నమ్మొద్దని సూచించారు. ఉపాధ్యాయులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేయాలని చూస్తున్నారన్న రేవంత్? రెడ్డి, అలాంటి వారి ట్రాప్?లో పడొద్దని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు.

# జోయల్ పుట్టిన రోజున మానవత్వం చాటుకున్న ఆదరణ సేవ ఫౌండేషన్ ఆశ్రమంలో ఘనంగా అన్నదానం




ఆదరణ సేవా ఫౌండేషన్ లో జోయల్ పుట్టినరోజు వేడుకలు

## ▶▶| ఖమ్మం వాస్తవ్యులు శనగల అశోక్ కుమార్ శ్రీమతి మంజుల ముద్దుల కుమారుడు జోయల్ ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

మధిర రిపోర్టర్ సెప్టెంబర్ 5 (ప్రతిజ్ఞ పత్రిక)

మధిర: పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ లో ఖమ్మం వాస్తవ్యులు శనగల అశోక్ కుమార్ ఆర్టీవో కానిస్టేబుల్ శ్రీమతి మంజుల ముద్దుల కుమారుడు జోయల్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు కేక్ కటింగ్ భోజన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు జరిగింది

సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం ఏర్పాటు చేసిన అశోక్ కుమార్ మంజుల ప్రత్యేక ధన్యవాదాలు జోయల్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు



వృద్ధులకు అన్నదానం వితరణ చేసిన శనగల అశోక్ కుమార్

# నూతన వధువు వరులను ఆశీర్వదించిన ఉద్యోగ రాష్ట్ర జేఏసీ నాయకులు

## ▶▶| ముఖ్యఅతిథిగా ఉద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు గురు పౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురు ప్రసాద్

ప్రతిజ్ఞ పత్రిక రిపోర్టర్ సెప్టెంబర్ 5

చింతకాని : మండలంలోని కొదుమూరు ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ అద్దంకి కోదండపాణి కుమార్తె అహల్య సురేష్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు గురు ఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురుప్రసాద్ నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో వారి దాంపత్య జీవితం గడపాలని నూతన వధూవరులను దీవిస్తూ ఆయన వారికి ఆశిస్సు లు అందజేశారు వివాహ వేడుక కార్యక్రమం లో గురుప్రసాద్ ఇతర నాయకులు శివ కుమార్ దేవిశెట్టి కృష్ణ జగదీష్ కుమార్ వెంకటేశ్వర్లు గడల వెంకటరామారావు పాల్గొన్నారు



నూతన వధూవరులను ఆశీర్వదించిన గురు పౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురు ప్రసాద్

# భావి భారత నిర్మాతలకు వందనం నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ గురుపూజోత్సవం

మధిర రిపోర్టర్ సెప్టెంబర్ 5 (ప్రతిజ్ఞ పత్రిక)

మధిర: పట్టణంలో ఆజాద్ రోడ్ లో గల నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ లో గురుపూజోత్సవం వేడుకలు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నారాయణ స్కూల్ కరస్పాండెంట్ బోనగిరి నారాయణ రావు ప్రిన్సిపాల్ వనజ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం వేడుకలును ఘనంగా నిర్వహించడం జరిగినది

సందర్భంగా మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ తమ జీవితంలో ఉపాధ్యాయ వృత్తి నుండి అంచలంచలగా ఎదిగి

## ▶▶| కరస్పాండెంట్ బోనగిరి నారాయణరావు ప్రిన్సిపాల్ వనజ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

భారత ఉపరాష్ట్రపతి భారత రాష్ట్రపతిగ పదవి బాధ్యతలు స్వీకరించిన మహోన్నతమైన వ్యక్తి కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ నారాయణరావు ప్రిన్సిపాల్ వనజ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారుశ్రీ




నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ గురుపూజోత్సవం వేడుకలు

# మాన్ పోర్ట్ హైస్కూల్లో ఘనంగా టీచర్స్ డే వేడుక



ఖమ్మం బ్యూరో సెప్టెంబర్ 5(ప్రతిజ్ఞ పత్రిక)

ఖమ్మం నగరం: స్థానిక గుట్టల బజార్ ప్రాంతంలో గల మాంట్ ఫోర్ట్ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి గొప్ప తత్వవేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఈ వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు గురువులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయుల గొప్ప దనాన్ని చాటి చెప్పేలా సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, పాటలు ప్రదర్శించారు. ఉపాధ్యా యులు సమాజ నిర్మాణం లో పోషించే పాత్రను విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో వారి కృషిని కొనియాడారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ "విద్యార్థుల భవిష్యత్తుకు గురువులే పునాది. వారి కృషి అంకితభావం లేనిదే దేశాభివృద్ధి అసాధ్యం" అని అన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలను బోధించడమే కాకుండా విద్యార్థులలో విలువలు నైతికతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు తమ గురువులకు కృతజ్ఞతలు తెలుపుతూ బహుమతులు అందజేశారు. ఉపాధ్యా యులు విద్యార్థుల నుండి అందుకున్న ప్రేమ గౌరవానికి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఉపాధ్యా యులకు, విద్యార్థులకు మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జోస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శమూర్తికి నివాళి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు యుపిఎస్ ఖమ్మంపాడు

**▶▶| ప్రిన్సిపాల్ జి రామచంద్ర రావు ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి**

మధిర రిపోర్టర్ సెప్టెంబర్ 5 (ప్రతిజ్ఞ పత్రిక)


మధిర: మండలం ఖమ్మంపాడు గ్రామంలో యుపియస్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు స్వయంపాలన దినోత్సవ కార్యక్రమంలో
సెల్ఫ్ గవర్నమెంట్ డే విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని
జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా
మధిర మండలం యుపిఎస్ ఖమ్మంపాడు పాఠశాల లో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు
భారత మాజీ రాష్ట్రపతి ఆదర్శ గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కు ఘన నివాళులు అర్పించారు
సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ
గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం ఏర్పాటు చేసామని
కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారని సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందరికీ



యుపిఎస్ ఖమ్మంపాడు లో జి రామచంద్ర ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి

అభినందనలు తెలియజేస్తున్నానని
గురువులందరికీ మా పాఠశాల ఉపాధ్యాయ బృందం తరఫున టీచర్స్ డే శుభాకాంక్షలు
తెలియజేస్తున్నామని పేర్కొన్నారు
కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆర్ బ్రహ్మారెడ్డి యండి
జమీర్ వి లక్ష్మారెడ్డి కె సునీత
విశ్రాంత ఉపాధ్యాయులు షేక్ మదార్ పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు



**▶▶| రౌడీషీటర్లపై నిరంతరం నిఘా**

**▶▶| వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ప్రతిజ్ఞ సెప్టెంబర్ 5

రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..గణేష్ ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుని ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, ప్రతి మండపం వద్ద భద్రతా చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. నిమజ్జన మార్గాలు, నిమజ్జన ప్రదేశాలను ముందుగానే పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.నిమజ్జనం సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రద్దీ ప్రాంతాల్లో తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు.
విగ్రహాల ఊరేగింపులో డీజేలు, అధిక శబ్దం, రెచ్చగొట్టే నినాదాలు, మద్యం సేవించి పాల్గొనడం వంటి వాటిపై నిఘా ఉంచాలన్నారు. గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీలు, పోలీస్ శాఖకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీలు, గణేష్ మండపాల నిర్వాహకులతో వేరువేరుగా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు.
రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులపై ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.రౌడీషీటర్ల ప్రస్తుత కార్యకలాపాలు, కదలికలు, వారి పరిచయాలు, వివాదాలకు సంబంధించిన అంశాలపై స్థానిక పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు. నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వారిని ముందుగానే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.
పండుగలు, ఉత్సవాలు, ముఖ్యమైన కార్యక్రమాల సందర్భంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రౌడీషీటర్ల కదలికలను పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వారిని ఉపేక్షించకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

పి ఆర్ వో

# ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ, ఎంపీ వద్దిరాజు పర్యటన

ప్రతిజ్ఞ సెప్టెంబర్ 5

ఖమ్మం నగరంలో శనివారం సాయంత్రం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర పర్యటించారు. ఈ సందర్భంగా నెహ్రునగర్‌లో నూతనంగా ప్రారంభించిన డాక్టర్ జ్యోత్స్న మెటర్నిటీ, ఫెర్టిలిటీ హాస్పిటల్‌ను వారు సందర్శించారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ శ్రీకాంత్ పెద్దినేని, డాక్టర్ జ్యోత్స్న పెద్దినేని వారికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్, వార్డ్ రూమ్స్, ల్యాబ్‌తో పాటు ఇతర వైద్య సదుపాయాలను పరిశీలించి, అందుబాటులో ఉన్న సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం నగరంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన ప్రసూతి, ఫెర్టిలిటీ వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం పెద్దినేని క్రిష్ణమూర్తి, డాక్టర్ శ్రీకాంత్ పెద్దినేని, డాక్టర్ జ్యోత్స్న పెద్దినేని ఆధ్వర్యంలో నామ, వద్దిరాజు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ





ఆశీర్వాదం టేకులపల్లి గ్రామం, ఖానాపురం హవేలీ వాస్తవ్యులు, ఖమ్మం మాజీ సుడా డైరెక్టర్ దొంగల తిరుపతిరావు ఇందిరల కుమార్తె వివాహం ఇటీవల వీరబాబుతో జరిగిన సందర్భంగా శనివారం నాడు వారి స్వగృహానికి ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.చింతల లింగయ్య కుటుంబానికి మాజీ నామ పరామర్శ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చింతల లింగయ్య ఇటీవల పరమపదించిన నేపథ్యంలో శనివారం నాడు వారి స్వగృహానికి నామ వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. లింగయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.



# జ్ఞాన జ్యోతి రాధాకృష్ణ దేశవ్యాప్తంగా ఘనంగా మాజీ రాష్ట్రపతి జయంతి వేడుకలు ప్రభుత్వ జూనియర్ కళాశాల



జి శంకర్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ప్రభుత్వ కళాశాల

**▶▶| ప్రిన్సిపాల్ జి శంకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం**

మధిర రిపోర్టర్ సెప్టెంబర్ 5 (ప్రతిజ్ఞ పత్రిక)

మధిర :పట్టణ పరిధిలోని వైరా రోడ్ నందు గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ +.శంకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను విద్యార్థులు అధ్యాపకులు ఘనంగా నిర్వహించారుభారతదేశ మాజీ రాష్ట్రపతి ప్రముఖ తత్వవేత్త విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని వేడుకలను నిర్వహించారు
మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను విద్యార్థులు అధ్యాపకులు ఘనంగా నిర్వహించారు భారతదేశ మాజీ రాష్ట్రపతి ప్రముఖ తత్వవేత్త విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని వేడుకలను నిర్వహించారు
సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు విద్యార్థులు క్రమశిక్షణ నైతిక విలువలు కష్టపడి పనిచేసే తత్వాన్ని అలవరచుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు
విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉపాధ్యాయుల పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు
కార్యక్రమంలో యన్ ఎస్ ఎస్ పి ఓ బి తౌరియా యు కృష్ణ కమల భాగ్యలక్ష్మి అరుణ ప్రగతి సుధారాణి జి కృష్ణ టి దేవదాస్ టి నాగరాజు బి ఉపేందర్ యం లాలయ్య కొండలరావు కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీయులకు సన్మానించిన జి శంకర్

# శ్రీ చైతన్య స్కూల్ మామిళ్లగూడెం బ్రాంచ్‌లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

ప్రతిజ్ఞ మామిళ్లగూడెం, సెప్టెంబర్ 5:

శ్రీ చైతన్య టెక్నో స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్‌లో టీచర్స్ డే వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల





ప్రేమ, గౌరవాన్ని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, ప్రత్యేక ప్రదర్శనల ద్వారా వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, హైస్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ నీరజ, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి, ప్రీ-ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రైమరీ ఇన్‌చార్జ్ కల్యాణి, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ గీత, హైస్కూల్ డీన్ సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి.

# దశదినకర్మలకు హాజరైన సాదు రమేష్ రెడ్డి...

ప్రతిజ్ఞ సెప్టెంబర్ 5

ప్రముఖ పూజా పండితులు కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు శ్రీ మహంకాళి రాజశేఖర్--రుక్మిణి మాతృమూర్తి దశదినకర్మ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ సాదు రమేష్ రెడ్డి హాజరై, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో వారికి ధైర్యంగా ఉండాలని సూచించారు.

